# Visit of Minister of State for External Affairs, Shri V. Muraleedharan to the USA (May 17-24, 2022)

May 16, 2022

# విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్ యూఎస్ఏ పర్యటన (మే 17-24, 2022)

మే 16, 2022

విదేశీ వ్యవహారాలు మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్ (ఎంఓఎస్ వీఎం), మొట్టమొదటి అంతర్జాతీయ వలసల సమీక్ష ఫోరమ్ (ఐఎంఆర్ఎఫ్)లో పాల్గొనే భారతీయ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించనున్నారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి (యూఎన్) జనరల్ అసెంబ్లీ ఆధ్వర్యంలో 2022 మే 17 నుండి 20వ తేదీ వరకు ఈ ఫోరమ్ సమావేశాలు జరగనున్నాయి.

అంతర్జాతీయ వలసల సమీక్ష ఫోరమ్ అనేది వలసలకు సంబంధించిన అలాగే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో దానికి ఉన్న సంబంధం విషయంలో అన్ని అంశాల అమలుపై పురోగతిని చర్చించడానికి మరియు అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక ప్రధానమైన అంతర్ ప్రభుత్వ ప్రపంచ వేదికగా పని చేస్తోంది. ఈ ఫోరమ్ సమావేశాల్లో పరస్పరం ఆలోచనలను పంచుకునే బహుళ పక్షాలతో కూడిన నాలుగు రౌండ్ టేబుల్స్, పాలసీ చర్చ, అలాగే ప్లీనరీ ఉంటుంది. ఇందులో పురోగతి తీర్మానాన్ని ఆమోదించడం జరుగుతుంది.

ఐఎంఆర్ఎఫ్ ప్లీనరీ సెషన్‌లో ఎంఓఎస్ వీఎం అధికారిక ప్రకటనను చేస్తారు. న్యూయార్క్‌లో ఎంఓఎస్ వీఎం, జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గౌరవనీయ శ్రీ అబ్దుల్లా షాహిద్‌ను, అలాగే ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ డైరెక్టర్ జనరల్ శ్రీ ఆంటోనియో విటోరినోను కలుసుకుంటారు.

“ప్రపంచ ఆహార భద్రత – చేపట్టాల్సిన చర్యలు” అనే అంశంపై ఉన్నత స్థాయి మంత్రివర్గ సమావేశంలో కూడా ఎంఓఎస్ వీఎం పాల్గొంటారు అలాగే “అంతర్జాతీయ శాంతి, భద్రతల నిర్వహణ: ఘర్షణలు మరియు ఆహార భద్రత” అనే అంశంపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ) నిర్వహించే బహిరంగ చర్చలో ఒక ప్రకటనను కూడా అందించనున్నారు.

న్యూయార్క్, లాస్ ఏంజిల్స్ మరియు హ్యూస్టన్‌లో సామాజిక సంక్షేమం, వ్యాపారం, ఆరోగ్యం, సాంస్కృతిక మరియు విద్యా రంగాల్లో పని చేస్తున్న వారితో సహా, వివిధ వర్గాల ప్రవాస భారతీయులను కూడా ఎంఓఎస్ వీఎం కలుసుకుంటారు.

**న్యూఢిల్లీ**
**మే 16, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.